విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 07, జూన్ 2023

దేశ రాష్ట్ర రాజకీయాల పైన

సైద్ధాంతిక సిద్ధాంతాలు విజ్ఞానం అవసరం

- డిజిటల్ కాలంలో నాయకులకు అప్డేట్ అవసరం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర - గుంతకల్లు : సీపీఐ పార్టీ శ్రేణులకు రాజకీయ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగమని ప్రస్తుత దేశ రాష్ట్ర రాజకీయాల పైన సైద్ధాంతిక సిద్ధాంతాలు విజ్ఞానం పైన రెండు రోజులు అవగాహన అవసరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. మంగళవారం కసాపురం గ్రామంలో వాసవి కళ్యాణ మండపంలో సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన వహించారు.ఈ శిక్షణ తరగతులలో ముఖ్య అతిథులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సీపీఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి,సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహులు,కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లాలోని 32 మండలాల నుండి పెద్ద సంఖ్యలో శిక్షణ తరగతులకు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.ముందుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు చేతుల మీదగా సీపీఐ పార్టీ జెండా ను ఆవిష్కరించారు.అనంతరం సభ ప్రారంభంలో ముందుగా సీపీఐ సీనియర్ నాయకులు చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి డి.జగదీష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా డి.జగదీష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ అని స్వతంత్రంలో కీలక పాత్ర పోషించిన పార్టీ అన్నారు.అనేక రాజకీయ పార్టీలకు సిపిఐ పార్టీ అంటే సిద్ధాంతాల పార్టీ కాబట్టి బయమన్నారు.భారతదేశంలో కమ్యూనిస్టు అధికారంలో లేకపోయిన క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు.కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు సిద్ధాంతాలతో ముందుకు పోతుందన్నారు.సిపిఐ పార్టీ చరిత్రలో వడదుడుకులు ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీ బలపడిందన్నారు.మన దేశంలో రాజకీయ మార్పులు, అనేక రంగాల్లో మార్పులు వచ్చాయని అందుకు అత్యంత ప్రాముఖ్యతమైన శిక్షణ తరగతులు విజ్ఞానాన్ని పెంచుకోవడమే లక్ష్యం అన్నారు.దేశంలో డిజిటల్ కాలంగా మారిందని అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు నాయకులు అప్డేట్ కావాలన్నారు.మతోన్మాద బీజేపీ కుట్రల వల్ల బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని హిందువులను ఏ మారుస్తున్నారని అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా మత రాజకీయాలను తరిమికొట్టేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తుందన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, పేదలు, శ్రామికులు,కార్మికుల కోసం పోరాటాల వల్ల ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం వల్లే ఇవన్నీ దక్కయని రాబోయే రోజుల్లో సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు క్రమ శిక్షణగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల్లో 32 మండలాల సీపీఐ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే క్షయ వ్యాధి నయం

విశాలాంధ్ర - తాడిపత్రి : పౌష్టికాహారం భుజించడం తోనే క్షయ వ్యాధి నయమవుతుందని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి చెప్పారు. మండలంలోని చుక్కలూరు ప్రాథమిక హాస్పిటల్ లో మంగళవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నయం కావాలంటే మందుల తోపాటు పౌష్టి కాహారం క్రమం తప్ప కుండా తీసుకుంటునే వ్యాధి నయమవు తుందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను దృష్టిలో ఉంచుకుని లైన్స్ క్లబ్ ఆధ్వర్యం లో దాత అరవింద నారాయణ రెడ్డి సహకారంతో ప్రతి నెల ప్రధానమంత్రి క్షయ వ్యాధి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా దాదాపు మూడు నెలల నుండి 35 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశామని అన్నారు. ఈ

కార్యక్రమంలో దాత అరవింద్ నారాయణ రెడ్డి డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ లావణ్య డాక్టర్ సుధాకర్ సూపర్వైజర్ సునీల్, లైన్స్ క్లబ్ సభ్యులు రాజేశ్వరి, హైమవతి,హరిత, సంజీవరెడ్డి రాజా నాయుడు, నాగేశ్వర రెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగేందుకు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో అంబేద్కర్ కాలనీ క్రీడాకారులకు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ ఆర్థిక సహాయంతో క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందించు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పాల్గొని క్రీడాకారులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, తెలుగు రైతు తాలూకా అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, మాజీ జడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, కొత్తపల్లి మహేంద్ర, పయ్యావుల అనిల్, నవీన్, ఎస్ జి వన్నూరు స్వామి, పి. నాగరాజు, సొల్లాపురం బాబు, మాజీ సర్పంచ్ కేశప్ప, పయ్యావుల మోహన్, ధనంజయ, బంజీ లోకేష్, నటరాజ్, ఎస్ వన్నూరు స్వామి, చెవులు వన్నూరు స్వామి, గంగరాజు, మాజీ ఎంపిటిసి మునిస్వామి, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, సైకిల్ షాప్ హనుమంతు రెడ్డి, నేమకల్ రమేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో బయపెట్టాలనుకోడం అవివేకం

విశాలాంధ్ర- రాప్తాడు : విద్యార్థులకు విషాహారం తప్పిదాన్ని పక్క దోవపట్టించడానికే అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. మంగళవారం ఎస్అర్ఐటి కళాశాల ముట్టడిని అడ్డుకునే క్రమంలో భాగంగా తెల్ల వారు జామునే మైనార్టీ కాలనీలోని ఇంటి నుండి సాకే హరిని ముందస్తుగా అరెస్టు చేసి రాప్తాడు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. సాకే హరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత విద్య మండలి సలహాదారు కళాశాలలోని విద్యార్థులకే రక్షణ కరువైందని ఇక సాధారణ విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఆలూరు సాంబ శివారెడ్డి అధికార, ధన బలంతో ఉద్యమ నాయకులను అరెస్టులతో భయపెట్టాలనుకోడం అవివేకమన్నారు. బలవంతంగా అధిక పీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల ఆరోగ్యాలను గాలికి వదిలేశారు.కనీస వసుతులు కల్పించక పోగా వీరిని రాజకీయ ప్రచారాలకు వాడుకుంటున్నారన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగితే పిల్లల తల్లి దండ్రులుకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా చికిత్సలు చేయించాలని ప్రయత్నం చేశారంటే తప్పిదం ఎంతో తీవ్రంగా ఉన్నట్లు అర్థమౌతుందన్నారు.ఆ ది నుంచే కళాశాలపై పలు ఆరోపణలు వస్తున్న అధికార బలంతో తొక్కి పెడుతున్నారన్నారు. విష ఆహారంతో విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఎమ్మెల్యే, మంత్రి, ఎంపిలు పరామర్శించక పోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైన ఎస్ఆర్ఐటి యాజమాన్యం విద్యార్థులను వేధించే ప్రయత్నం మానుకొని వారి భవిష్యత్ ను తీర్చి దిద్దాలని లేదంటే విద్యార్థి,ప్రజా వ్యతరేకతకు గురికావాల్సి వస్తోందన్నారు.

బీఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర – జెఎన్టియుఏ: జేఎన్టీయూ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (అర్19) అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష పలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యు యేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ ఆచార్య బి.చంద్ర మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జేఏన్టీయూ వెబ్ సైట్ ద్వారాతెలుసుకోవచ్చని అని సూచించారు.

ఉత్సాహంగా గిరక బండి లాగుడు పోటీలు

విశాలాంధ్ర -విడపనకల్లు: మండలం ఉండబండ గ్రామంలో మంగళవారం ఘనంగా గిరుకు బండి లాగుట పోటీలు నిర్వహించారు. గ్రామ వాలంటీర్లు,గ్రామస్థుల ఆధ్వర్యంలో గిరక బండి పోటీలు నిర్వహించగా పోటీలలలో గెలుపొందిన ఎద్దుల యాజమానులకు నగదుతో పాటు గిరక బండి మోమెంటోను అందజేశారు. మొదటి విజేతగా పాల్తూరు హరి కృష్ణ రూ.15,000, రెండవ విజేత గా పల్లి వాసు రూ.10,000, మూడవ విజేతకు రూ.5,000 పాటు మిగిలిన వారికి కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు పి భాస్కర్, ఓబుళప్ప, శ్రీధర్, అశోక్, రవి పల్లి వాసు, పోలీస్ సిబ్బంది సహకారం అందించారు. తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Prl. District Judge. Ananthapuramu
I.A. No : 2139/2022 in A.S. No : Nil / 2022
Between :
K. Gangireddy and Others .... Appellants
and
Anjinamma.... ..... Respondent
Notice to Respondent
Anjinamma w/o Late Ramanjaneyulu Resident of Mechiri Village, Pallepalli Post, Rayadurgam Mandal పై నెంబరు కేసులో రెస్పాండెటు అయిన మీ హాజరు నిమిత్తం 13-06-2023వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలుద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
D.Shyam Sunder, K.Mohan Rao
Advocates, Ananthapuram

ఎస్ఆర్ఐటి కళాశాలను ముట్టడించిన ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటన చోటు చేసుకోవడానికి గల కారణాలను విశ్లేషించడంలో జిల్లా కలెక్టర్, విశ్వవిద్యాలయ అధికారులు నిర్లక్ష్యపు వైఖరిను నిరసిస్తూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి చిరంజీవిలు కళాశాలను ముట్టడించారు. కళాశాల వద్ద భారీగా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు ఏఎస్ఎఫ్ , బీసీ ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం, ఎస్ ఎస్ యు ఐ, ఎన్ ఎస్ ఎఫ్ నాయకులును అరెస్ట్ చేసి బికేస్ పోలీస్ స్టేషన్కు తరలించారు . ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగితే వేగవంతంగా నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ఉన్న ప్రోత్సాహం ప్రైవేటు పాఠశాలలో జరిగిన ఘటనపై కనీస సమాచారాన్ని కూడా వెల్లడించకుండా గోపిక పాటించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఫుడ్ పాయిజన్ పై వాస్తవిక విషయాలను అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

కసాపురంకి బయలుదేరిన ఆత్మకూరు సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - ఆత్మకూరు : అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సీపీఐ సమితి, ఆత్మకూరు మండలం నుంచి పదిమంది గుంతకల్ నియోజకవర్గం కసాపురం లో జరిగే రెండు రోజులు పాటు సీపీఐ పార్టీ శిక్షణ తరగతులు జరుగుతున్నందువలన ఆత్మకూరు నుంచి పదిమంది కార్యకర్తలు నాయకులు బయలుదేరి కసాపురానికి చేరుకున్నట్టు ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి బండారు శివ, మహిళా సమైక్య మండల నాయకురాలు నల్లమ్మ, లక్ష్మీదేవి, మదిగుబ్బ శాఖ కార్యదర్శి సిరాముడు, తోపుదుర్తి శాఖ కార్యదర్శి రామన్న, సహయ కార్య దర్శి లింగమయ్య, గౌరి దింఢ్ల తాండ, శాఖ కార్యదర్శి గోపాల నాయక్, సనప శాఖ కార్యదర్శి ఈశ్వరయ్య, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

పంటల బీమాను విడుదల చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ : నియోజకవర్గంలోని రైతులకు పెండింగులో వున్న పంటల బీమాను విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి కోరారు.మంగళవారం తాడేపల్లిలో మంత్రిని విశ్వేశ్వరరెడ్డి కలిశారు.ఈ సందర్భంగా పెండింగులో ఉన్న బీమా అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 2021 సంవత్సరానికి సంబంధించిన ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా అనేక పంటలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే అన్నారు.అయితే మిస్ మ్యాచింగ్, అదర్స్ తదితర సాంకేతిక కారణాల వల్ల చాలామంది రైతులకు పంటల బీమా వారి ఖాతాల్లో జమ కాలేదని చెప్పారు.కావున ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని పెండింగ్ లో రైతుల ఖాతాల్లో వెంటనే పంటల బీమా జమ చేయాలని మంత్రిని కోరారు.

అభిమానులు, నాయకుల మధ్యన

ఎమ్మెల్యే తోపుదుర్తి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-రాప్తాడు : హిందూపురం పార్లమెంటులోని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలతోపాటు వివాహ వార్షికోత్సవం అభిమానులు, నాయకులు కార్యకర్తల మధ్యన మంగళవారం ఘనంగా జరిగాయి. అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రకాష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గజమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పూల బొకేలు, పూలహారాలతో ఎమ్మెల్యేను ముంచెత్తారు. జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య తదితరులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు నడుస్తున్నారని అభిమానులు అన్నారు. రాప్తాడు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ పసుపుల హేమావతి, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పుష్పగుచ్ఛాలు, పూలబొకేలు అందజేసి, కేకులు కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

మండల విస్తరణ అధికారి కలిసిన సర్పంచ్ బ్యాలారాణీ రాజశేఖర్

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల విడపనకల్లు మండలం నూతనంగా ఎన్నికైన బాధ్యతలు స్వీకరించిన విస్తీర్ణ అధికారి సత్య రాజు బాబు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలలతో వేసి శాలువాతో సన్మానం చేశారు. గ్రామ సర్పంచ్ బ్యాలారాణీ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణా తదితరులు ఉన్నారు.

చార్జీలు తగ్గించండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గంటౌన్: కళ్యాణ్‌దుర్గం నుంచి అనంతపురం వెళ్లే ప్రయాణికులకు బస్సు చార్జీలు తగ్గించాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు చల్లా కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్కు నిబంధనలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి గతంలో బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున పది రూపాయలు ఎక్కువ తీసుకుని వారిని బ్రిడ్జి పూర్తి అయినందున ప్రయాణకుల సౌకర్యార్థం పది రూపాయలు తగ్గించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి కొల్లాపూర్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఎంపీ తలారి రంగయ్యను కలిసిన ఎంపిపి కరణం పుష్పవతి

విశాలాంధ్ర-విడపనకల్లు: దిశా కమిటీ చైర్మన్ మరియు అనంతపురం ఎంపీ తలారి రంగయ్య అధ్యక్షతన,జిల్లా కలెక్టర్ గౌతమి ఆధ్వర్యంలో డిస్టిక్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్,మానిటరింగ్ కమిటీకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో విద్య,వైద్య,గృహ నిర్మాణ,ఉపాధి హామీ,మరియు ఇతర శాఖలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహణ పాల్గొన్న విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి కలిశారు.

రస్తా నియమాలు పాటించండి - ఎస్సై రంగడు

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండల కేంద్రంలో ఉన్న బెంగళూరు-బళ్ళారి హైవే పై ప్రయాణికులు రస్తా నియమాలు పాటించాలని ఎస్సై రంగడు పేర్కొన్నారు. మంగళవారం హైవే పై ఉన్న స్పీడ్ బ్రేకర్లపై తెల్లరంగు పైయింటింగ్‌ను ఆయన వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనన దారులు హైవే పై వెళుతున్న సమయంలో స్పీడ్ బ్రేకర్లు కనబడగా ప్రమాదాలకు గురైయేవారన్నారు. దీనిని గమనించి స్పీడ్‌బ్రేకర్లపై తెల్ల రంగులు వేయించామని, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రయాణం చేయాలని ఆయన సూచించారు. అలాగే వాహనదారులు హెల్మెంట్, డ్రైవింగ్ లైసెన్సు తప్పని సరిగా వాడాలన్నారు. ఇష్టానుసారంగా వాహనాలను నడపరాదని ఆయన సూచించారు. అనంతరం స్పీడ్‌బ్రేకర్లపై తెల్ల రంగులు వేయించిన ఎస్సైకి పలువురు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకల్లో పీవీకేకే విద్యార్థులు విజయభేరి..

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: పివికేకే డిగ్రీ , పీజీ కళాశాలలో మంగళవారం ప్రాంగణ నియామ కల్లో బెంగళూరు సాగిలిటి కంపెనీ ప్రాంగణ నియామకాల్లో కళాశాలకు చెందిన 28 విద్యార్థులు ఎంపిక పట్ల శ్రీ బాలాజీ విద్యాసంస్థలు అధినేత డా పల్లె రఘునాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటుగా వారి భవిష్యత్తుకు భరోసా కోసం ఉపాధి అవకాశాలు కళాశాలలోనే ప్రాంగణ నియామకాల్లో ద్వారా చేపడుతున్నాం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెచ్ ఆర్ రౌండ్, ఇంటర్వ్యూ, ఆన్ లైన్ పరీక్ష ద్వారా జరిపిన ప్రక్రియలో 28 మంది ప్రాసెస్ అనలిస్ట్ లుగా ఏడాదికి రూ.4.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏ ఓ ధనుష్, డైట్ కళాశాల వీర ప్రిన్సిపల్ ప్రకాష్, నియామకాల అధికారులు బాబా, కేశవయ్య, వెంకట్, నరేంద్ర రెడ్డి, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తురాలకి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఊపిరితిత్తుల వ్యాధి తో బాధపడుతూ లేవలేని పరిస్థితుల్లో ఉన్న 58 సంవత్సరముల నారాయణమ్మ అనే వ్యాధిగ్రస్థురాలికి 48వేలు విలువ చేసే ఒక ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ను కుటుంబీకులకు అందజేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు షాకీర్ భాష చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబీకుడు ధర్మవరం చంద్రమౌళి రోటరీ క్లబ్ కార్యదర్శి కిషోర్ ,పూజారి నాగేంద్ర లు పాల్గొన్నారు.

ఈవో ఆర్డీకి ఘన సన్మానం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండల ఈవో ఆర్డీ దామోదర్ రెడ్డిని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయలో మంగళవారం ఘనంగా సన్మానించారు. దామోదర రెడ్డి ఆత్మకూరు మండలంకి బదిలీ కావడంతో ఆయన ఉరవకొండ మండలంలో చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తహసిల్దార్‌గా కరుణాకర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర–బుక్కపట్నం: నూతన తాహసిల్దారుగా కరుణాకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ నటరాజ్ కదిరికి బదిలీ కాగా,కరుణాకర్ ను నూతన తాసిల్దారుగా నియమించగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఇక్కడ పని చేస్తూ కదిరికి బదిలీ అయిన తాసిల్దార్ నటరాజును ఘనంగా సన్మానించి నూతన తహసీల్దార్ కరుణాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకునికి పరామార్శ

– సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర – ధర్మవరం : సీపీఐ అనుబంధ సంస్థ అయిన ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి ఇటీవల అనారోగ్యముకు గురయ్యారు. కొన్ని రోజులుగా తిరుపతి ఓ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్నారు. అనంతరం 10 రోజుల క్రిందట ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. తదుపరి వారి బంధువుల ఇంట్లో విశ్రాంతి తీసుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ సోమవారం రాత్రి జింకా చలపతిని పరామర్శించారు. తదుపరి వారి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేమయ్య యాదవ్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమను పరిరక్షించుటలో, చేనేత కార్మికులను ఆదుకొనుటలో ఎన్నో పోరాటాలను సల్పి, ఇటీవలే చేనేత కార్మికులతో సమావేశం, తదుపరి దీక్షలు, అనంతరం చేనేత జౌళి శాఖ ఉన్నతాధికారులకు మెమోరాండం, ఇలా అలుపెరగని పోరాటం చేయడం వల్ల కొంత అనారోగ్య పాలు కావడం బాధాకరం. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. చేనేత పరిశ్రమ, చేనేత కార్మికుల ను ఆదుకోవడంలో వారికి వారే సాటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తిరుపతి నగర కార్యదర్శి విశ్వనాథ్ ,ఎస్టియు రాష్ట్ర నాయకుడు ధనుంజయ నాయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హైవేకి భూములు కోల్పోతున్న రైతులకు

ఎకరాకు రూ1 కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి

– సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్

విశాలాంధ్ర – చిలుమత్తూర్ రూరల్ : చిలుమత్తూర్ మండల పరిధిలో ఇటీవల పుట్టపర్తి నుండి కోడూరు తోపు వరకు ఎన్ హెచ్ 342కి భూములు కోల్పోతున్న రైతులకు చిలమత్తూరు మండలం కోడూరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన గ్రామసభ నందు సీపీఐ నాయకులు పెనుగొండ సబ్ కలెక్టర్ని కలిసి రైతులకు సరైన పరిహారం ఇవ్వాలని, ప్రస్తుత మార్కెట్ ధరకు అనుకూలంగా ధరలు నిర్ణయించాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం రోడ్డుకు భూములు కోల్పోతున్న వారికి రూ1 కోటి ఎకరాకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రహదారికి గృహాలు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా మరోచోట స్థలాలు ప్రభుత్వమే ఇవ్వాలని తెలిపారు. కోడూరు తోపు నందు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఫ్లైఓవర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల కోడూరు తోపులో ప్రమాదాలు జరిగి ఇప్పటికే దాదాపు 50 మంది వరకు దుర్మరణం చెందారని సబ్ కలెక్టరకితెలిపారు. కోడూరు తోపులో దాదాపు 100 కుటుంబాలు చిన్నచిన్న కిరాణా షాపులు హెూటల్స్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఇప్పుడు ఏర్పాటు చేయబోయే రహదారి వలన 100 కుటుంబాలు జీవనోపాధి కోల్పోతారని ప్రత్యామ్నయంగా స్థలాన్ని చూపించాలని లేదా వారికి ఉపాధి కల్పించాలని తెలిపారు. కోడూరు పంచాయతీలో ప్రస్తుతం కోటి రూపాయలు ఎకరంభూమి ధర ఉన్న కొందరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భూముల వ్యాల్యూ తగ్గించిరిజిస్ట్రేషన్ చేయించు కుంటున్నారని, ప్రభుత్వానికి కట్టే టాక్స్ తగ్గించుకోవడానికి రిజిస్ట్రేషన్ వాల్యూ తగ్గిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న వారి పైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జయచంద్ర రెడ్డి, మండల సహాయ కార్యదర్శి బాలచంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర – ధర్మవరం : పట్టణములో గల ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే అధికంగా వసూలు చేస్తున్నారంటూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు స్థానిక ఎంఈఓ సుధాకర్ నాయక్ కు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్, ఐఐటి, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఈ టెక్నో, లాంటి పేర్లను రాయరాదని అది చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారు తెలిపారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై వెనివెంటనే కఠిన చర్యలు గైకొనాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో ఫీజు స్ట్రక్చర్ కమిటీని ఏర్పాటు చేసి, నోటీస్ బోర్డులో ఫీజు యొక్క వివరాలను తల్లిదండ్రులకు సమాచారం అందేలా ఉండాలని వారు తెలిపారు. తల్లిదండ్రులు తమ విద్యార్థుల భవిష్యత్తు కొరకు అధిక ఫీజు దోపిడీలు కాకుండా వారికి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అంతేకాకుండా కొన్ని ప్రైవేటు స్కూళ్లలో అగ్నిమాపక అనుమతి లేకోకుండా ఎన్ఓసి సర్టిఫికెట్ లేకుండా, ఇదేచ్ఛగా ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యం నడుస్తున్నాయని, భవిష్యత్తులో ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. ప్రతి పాఠశాల సొంత బిల్డింగులు కాకుండా కమర్షియల్ బిల్డింగుల్లో పాఠశాల నడుపుతున్నటువంటి పాఠశాల యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చర్యలు గైకొనని యెడల ఎంఈఓ ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ ,రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ఎమ్మెల్యేలపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర – పెనుకొండ : తెదేపా కార్యాలయం నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పాత్రికేయులతో మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని జగన్ రెడ్డి ప్రభుత్వం సైకో ఇజానికి నిదర్శనం, వైసిపి అవినీతి మరకలను ప్రతిపక్ష నేతలు అంటగట్టే కుట్ర జరుగుతున్నది. ప్రతిపక్ష ఎమ్మెల్యే ఇంటి ముట్టడి అధికార పార్టీ పిలుపునివ్వడం దుర్మార్గం, దాడికి పాల్పడిన వైసిపి నేతలను వదిలిపెట్టి టీడీపీ ఎమ్మెల్యే స్వామి ని అరెస్టు చేయడం చూస్తుంటే వైసీపీ నాయకులకి దళితుల మీద ఎంత గౌరవం ఉందో ఇట్లే అర్థమవుతుందని, అదేవిదంగా ప్రకాశం జిల్లా టంగుటూరు పంచాయతీ రాయవారి పాలెం గ్రామ అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తున్న హనుమాయమ్మ ఆమె భర్త సుధాకర్ టీడీపీ సానుభూతి పరులు అనే ఉద్దేశంతో అతని భార్య అయినటువంటి హనుమాయమ్మను ట్రాక్టర్ తో తొక్కించి చంపేశారు. దళితుల మీద దాడులు ఆపకుంటే వచ్చే ఎన్నికల్లో మీకు దళితలే బుద్ధి చెబుతారని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వము దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బీసీలపై దాడులు చేస్తే సహించేది లేదని, ఉధృతంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సూర్యనారాయణ, త్రివేంద్ర నాయుడు, చిన్న పోతన్న, పోతన్న, సుబ్రహ్మణ్యం, వాసుదేవరెడ్డి, బుసప్ప వీరచిన్న, ఆదినారాయణ, సోము,ముత్యాలప్ప పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర – రొళ్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్. ఎం. తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని రత్నగిరి గ్రామపంచాయితీలోని అలువనపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని 1వరోజు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేస్తూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళినితో కలిసి ప్రతి ఒక్కరి గడపను సందర్శించి ప్రజల సమస్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు త్రాగునీటి సమస్య డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందిస్తూ అక్కడే ఉన్న అధికారులను పిలిపించుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ సంక్షేమ పథకాలు అలానే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా దీవించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా సుల్తానా, ఎంపీడీవో రామారావు, సీఐ సురేష్ బాబు, ఈఓఆర్డి కృష్ణప్ప, ఎస్సై వెంకటరమణ, ఏపీఎం నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రచన, వీఆర్వో నాగరాజు, సర్పంచ్ చిన్నరంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు మోతిరామ్ నాయక్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, జేసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర, వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజి, ఎంపీటీసీ జగదీష్ బాబు, వైస్ సర్పంచ్ దొమ్మరహట్టి రవికుమార్ ,మాజీ సర్పంచ్ బాబు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-నల్లచెరువు : అప్పుల బాధ తాళలేక రైతన్న ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని ఎం.అగ్రహారంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు యస్. గోవిందు రెడ్డి (40) తనుకున్న పొలంలో పంటలు పెట్టుబడి కొరకు అప్పులు చేసి వ్యవసాయంలో తీవ్ర నష్టాలు వాటిలాయని, తరుచూ ఇంట్లో మదన పడుతూఉండేవాడని, ఇంట్లోఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని బలవర్మణంకి పాల్పడ్డారని తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బార్య, పిల్లలు కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామంలో అందరిని ఆప్యయంగా పలకరించేవాడని గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని యస్. ఐ వరలక్ష్మి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం భౌతిక కాయాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ శ్రీ సత్య సాయి సేవా సమితి ఏర్పాటు చేసినటు వంటి చలివేంద్రములో ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సుమారు 200 మందికి చల్లటి మజ్జిగ అందజేసినాము. ఈ కార్యక్రమానికి సహకరించిన టెంకాయల రాజశేఖర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి శ్రీ సత్య సాయి సేవ సమితి వాలంటీర్లు, దాతలు, కృషి చేస్తున్నారని సత్యసాయి సేవా సమితి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు.

చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర – పుట్టపర్తి : భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం గణేష్ సర్కిల్ లోని సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ధనిక కుటుంబంలో పుట్టిన తన జీవితాన్ని కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర వహించిన వ్యక్తిని ఉద్యమంలో కూడా పాలుపంచుకున్నాడన్నారు. సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శిగా 25 సంవత్సరాలు పాటు పార్టీకి కృషి చేసిన గొప్ప వ్యక్తిని ధనిక కుటుంబంలో పుట్టి పేదలకు సొంత భూములు కూడా పంచిన చరిత్ర అని కొనియాడారు. ఏ మాత్రం ఆస్తులు సంపాదించుకోకుండా కట్టుకున్న బట్టలు తప్ప ఏమీ లేకుండా పార్టీ కార్యాలయంలోనే జీవితం గడిపిన గొప్ప ఆదర్శప్రాయుడని కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు కేశవరెడ్డి, గంగాధర్ సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గౌస్ లాజం, తదితరులు పాల్గొన్నారు.

కదిరి : భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి కదిరి పట్టణంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యుడు మధు నాయక్ ఆధ్వర్యంలో చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ తన జీవితాన్ని కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం త్యాగం చేసినటువంటి గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర వహించినటువంటి వ్యక్తిని ఉద్యమంలో కూడా పాలుపంచుకున్నాడని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శిగా 25 సంవత్సరాలు పాటు పార్టీకి కృషి చేసినటువంటి గొప్ప మహానియుడని, ధనిక కుటుంబంలో పుట్టి పేదలకు సొంత భూములు కూడా పంచినటువంటి చరిత్ర అని కొనియాడారు.ఏ మాత్రం ఆస్తులు సంపాదించుకోకుండా కట్టుకున్న బట్టలు తప్ప ఏమీ లేకుండా పార్టీ కార్యాలయంలోనే జీవితం గడిపినటువంటి గొప్ప ఆదర్శప్రాయుడని కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు చంటి,వెంకట రమణ, శీన, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న లేఔట్లలో ఇళ్ల నిర్మాణాల పనులు ప్రారంభించే విధంగా అధికారుల చర్యలు చేపట్టాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను, లబ్ధిదారులను ప్రశ్నించారు. మంగళ వారం బుచ్చయ్య గారి పల్లి గ్రామం వద్ద కేజీపిపి పాఠశాల నందు జగనన్న హౌసింగ్ లే అవుట్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాల పనులన్నీ వేగవంతం చేయాలని, గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పిస్తూ వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నవరత్నాల్లో భాగంగా ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించాలని లక్ష్యమని అందుకు అనుగుణంగా ఇంటి పట్టాలని పంపిణీ చేసిందని భాగంగా అందులో భాగంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని లబ్ధిదారుతో మాట్లాడుతూ ఇల్లు నిర్మాణాలు చేపట్టకపోతే ఎలా అని ప్రశ్నించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం లోపు ఇంటి నిర్మాణా పనులను ప్రారంభించాలని లేకపోతే వాటిని రద్దు చేయాలని, వాటిని ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాలకు ఎందుకు ముందుకు రావడం లేదు కారణాలు తెలుసుకొని, ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు పట్టాల మంజూరు చేయాలని , జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించే విధంగా అధికారుల చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, ఇన్చార్జి డి ఈ షామీర్ భాష, తహసిల్దార్ నటరాజ్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏ ఈ గౌస్ మొదిన్, సర్పంచు రూప వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర – పరిగి: 2023 వ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కులు ఆపైన సాధించిన విద్యార్థులకు మాస్టర్ మైండ్స్ వారిచే హిందూపురం స్థానిక ఏ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఐదవ తేదీ సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థికి మెరిట్ సర్టిఫికెట్, నగదు బహుమతి ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల నుండి 29 మంది విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలకు సంబంధించి సన్మాన కార్యక్రమానికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపల్ మురళీధర్ బాబు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులందరికీ ప్రిన్సిపల్ ద్వారా మాస్టర్ మైండ్స్ వారు పురస్కారాలు అందజేయడం జరిగింది. కొడిగనహళ్లి గురుకుల విద్యార్థులకు 29 మందికి ప్రతిభా పురస్కార అవార్డులు లభించినందుకు ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యమును అందించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్యమును అందించాలని డిప్యూటీ డి ఎం ఎం సెల్వియా సాల్మన్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎన్జీవో హెూం లో ఆరు అర్బన్ హెల్త్ సెంటర్ లోని మెడికల్ ఆఫీసర్లకు ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం లకు ఒకరోజు శిక్షణా అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్వియా సల్మాన్ మాట్లాడుతూ ఎంసిడిసిడి సర్వేను ప్రతి కేంద్రంలోనూ 85 శాతం పైగా ఉండాలని, గర్భిణీల నమోదు, శిశువులకు వేసే టీకాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమాలు కూడా జూన్, జూలై నెలలో అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లలో నిర్వహించబడునని, ప్రతి ఒక్కరికి కంటి వెలుగును ఇవ్వడమే మన ధ్యేయమని తెలిపారు. అదేవిధంగా ఉధృత అతిశారా నియంత్రణ పత్రోత్సవాలు ఈనెల ఐదు నుండి 17వ తేదీ వరకు నిర్వహించాలని, విరోచనాల నివారణలో ఓఆర్ఎస్,జింకు వాడుట పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వారు తెలిపారు. ఓ ఆర్ ఎస్ ద్రావణం కలిపిన తర్వాత 24 గంటల లోపు ఉపయోగించాలన్నారు. ఓ ఆర్ ఎస్, జింక్ మాత్రలు ఆరోగ్య కార్యకర్త వద్ద ఉచితంగా లభిస్తాయని తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు సబ్బు నీటితో మాత్రమే కడుక్కోవాలని తెలిపారు. సాధారణ విరేచనం కంటే ఎక్కువ నీరు లేదా పూర్తిగా విరోచనం అవుతూ ఉంటే అది దయేరియా వ్యాధి అని గుర్తించాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్ తోపాటు జింక్ వాడితే, మీ పిల్లల శక్తిని, బలాన్ని యథాస్థితికి తీసుకొని వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, మెడికల్ ఆఫీసర్లు శ్రావణి, సురేష్, గౌతమి, కొత్తపేట పిహెచ్సి డాక్టర్..జి. చంద్రిక, శివానగర్ పిహెచ్సి ..డాక్టర్ చంద్రిక, స్వాతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం బోల్తా... వ్యక్తి మృతి

విశాలాంధ్ర – ముదిగుబ్బ : మండల కేంద్రానికి సమీపాన బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ముదిగుబ్బ మండలం నాగారెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన రమేష్(35) అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతని మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

విశాలాంధ్ర- బత్తలపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. మంగళవారం అశా డే సమావేశానికి సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం మేనేజ్ మెంట్ అధికారి వైద్యుడు కుళ్ళాయప్పనాయక్ పరిశీలించారు. అనంతరం వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పని తీరును సమీక్షించడమైనది. జూన్ 5 నుండి 17 వ తేదీ వరకు ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్ నైట్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని నిర్వహించాలన్నారు. డయోరియ (అతి సారం) బారిన పడే 5 సం లలోపు బిడ్డల మరణాల్ని తగ్గించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని జింక్, ఓఆర్ఎస్ల ప్రాధాన్యతను వివరించారు. పుట్టిన బిడ్డలకు తల్లి పాల ప్రాధాన్యత అదనపు ఆహారపు వివరించారు. వైద్యాధికారి గంగిరెడ్డి, సిహెచ్ఓ రాజశేఖర్, పర్యవేక్షకులు వేమారెడ్డి, చంద్రశేఖరరెడ్డి,నారమ్మ, గౌరమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-కొత్తచెరువు : శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని ఏడి నాగరాజు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 58 సెంటర్లలో మంగళవారం గణిత పరీక్షకు 8849మందికి గాను 7748మంది పరీక్షకు హాజరయ్యారని, 1101 మంది గైరహాజరు అయ్యారన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే నా ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం, ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా దే యమనీ నూతన మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు గుంతకల్ మున్సిపాలిటీ నుండి ధర్మవరం నకు బదిలీ కావడం జరిగింది. అనంతరం ప్రస్తుత కమిషనర్ మల్లికార్జున తో పాటు అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఆనంద్, అకౌంటెంట్ శ్రీనివాసులు, డి ఈ వన్నూరప్ప,వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, నూతన కమిషనర్ కి స్వాగతం పలుకుతూ బొకేలు, పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి కౌన్సిలర్లు రామకృష్ణ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, కాంట్రాక్టర్లు కూడా నూతన కమిషనర్ కి బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు అని తెలియజేశారు. తొలుత స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు లను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బదిలీగా వెళ్ళనున్న మల్లికార్జున కార్యాలయములోని ముఖ్యమైన అధికారులను, సిబ్బందిని పరిచయం చేశారు. తదుపరి ధర్మవరం లోని వార్డుల సమస్యలు, వాటి ప్రగతి, తదితర విషయాలను మల్లికార్జున ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ తాను గుంతకల్ నుండి ధర్మవరం మనకు బదిలీగా రావడం సంతోషంగా ఉందని, ఇక్కడి ప్రజలు కూడా తనకు సహాయ సహకారాలు అందిస్తూ, ఆశీస్సులు అందజేస్తారని వారు తెలిపారు. ప్రభుత్వ అజెండా అనే మన అజెండాగా ప్రజలకు అన్ని సేవలు కొనసాగించడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు సత్వరమే అధికారుల ద్వారా పరిష్కారం అయ్యేటట్లు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది ద్వారా సహాయ సహకారాలను స్వీకరించి, ధర్మవరం పట్టణ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: మండలంలోని బలిజపల్లి సచివాలయం పరిధిలోని పెదబల్లి, గొల్లపల్లి, నాగంవారిపల్లి, నల్లగుంట్లపల్లి తాండా, యల్లంపల్లిలో మంగళవారం శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కి ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డులో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పై అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఎమ్మెల్యే కి వచ్చిన కొన్ని సమస్యలు సిమెంట్ రోడ్డు లు వేయించాలని ఎమ్మెల్యే ని అడగగా అవసరమైన చోట సిమెంట్ రోడ్లు వేయుటకు ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాము వైస్ ఎంపీపీ కేశవరెడ్డి ఎంపీటీసీలు రంగారెడ్డి, తిమ్మారెడ్డి, సర్పంచులు, వివిధ శాఖల చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, కన్వీనర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.